జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 16-2-2022 www.prajajyothinews.com 



# అద్భుత రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారు

- 420 హామీలను అమలు చేసే చిత్తశుద్ధి, ఆ శక్తి వారికి లేదు
- మిగులు రాష్ట్రాన్ని కాంగ్రెస్, బిఆర్ఎస్ కలిసి అప్పులపాలు చేశాయి
- కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తు అయోమయంలో పడింది
- అర కొరగానే రైతు రుణమాఫీ
- గత ప్రభుత్వం శాసనమండలి ప్రాధాన్యతను తగ్గించింది
- ప్రభుత్వ తీరును ఎండ గట్టేందుకే బిజెపి అభ్యర్థులను రంగంలోకి దించాం
- రాబోయే కాలంలో ప్రజల పక్షాన నిలబడి పోరాడేది బిజెపినే
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర నిధులపై చర్చకు సిద్ధం
- హామీల అమలుపై సీఎం చర్చకు రావాలని సవాల్
- సామాజిక న్యాయం పై నీతులు చెప్పొద్దని హితవు



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను అమలు చేసే చిత్తశుద్ధి లేదని, అసలు ఆ శక్తి వారికి లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. 2014లో ఏర్పడ్డ మిగులు తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కలిసి అప్పులపాలు చేశారని, అద్భుత రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచారంలో భాగంగా శనివారం నల్లగొండ జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయ, పట్టా భద్రులు, నిరుద్యోగులు, ప్రజల పక్షాన మాట్లాడాల్సిన ఎమ్మెల్సీలు పాలక పార్టీలకు సలాములు కొట్టేవాళ్ళు గా మారారని విమర్శించారు. గతంలో ఎమ్మెల్సీలు అంటే హడల్ ఉండేదని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేస్తూ వారికి అండగా ఉండే పరిస్థితి ఉండేదని, ప్రభుత్వాన్ని చీల్చి చెండాడే వారన్నారు. దురదృష్టవశాత్తు ఇటీవల కాలంలో శాసనమండలి ప్రాధాన్యత తగ్గిందని పాలక పార్టీలకు సలాములు కొడుతూ అండగా ఉండేవాళ్ళు గెలుస్తున్నారని అందుకే ఏ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేక పోతున్నాయని బిజెపి మాత్రమే మూడు స్థానాల్లో అభ్యర్థులను రంగంలోకి దించామని పేర్కొన్నారు. తెలంగాణ సమాజమంతా కూడా కాంగ్రెస్ కు వ్యతిరేకంగా గొంతెత్తుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీని గద్దె దించడానికి పది సంవత్సరాలు పట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక సంవత్సరం కాలం లోనే తీవ్ర వ్యతిరేకత వచ్చింది అన్నారు....

మిగతా 9లో...

## భర్త ఎదుటే భార్యపై అత్యాచారం

సంగారెడ్డి ఫిబ్రవరి 15 దేవుడి మొక్కు తీర్చుకుని కాలినడకన ఇంటికి తిరిగొస్తూ మార్గమధ్యలో ఓ చెట్టు కింద భర్తతో కలిసి నిద్రిస్తున్న వివాహితపై ఓ కామాంధుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. అడ్డుకోబోయిన ఆమె భర్తను కొట్టి అతని కళ్ల ముందే దుశ్చర్యకు తెగబడ్డాడు. సంగారెడ్డి జిల్లా ఫసల్‌వాదిలో శుక్రవారం అర్ధరాత్రి ఈ దారుణం ఘటన జరగ్గా నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. సంగారెడ్డి రూరల్ ఎస్ఐ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని ఓ తండాకు చెందిన దంపతులు సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా మొక్కులు చెల్లించడానికి ఈ నెల 2న తమ స్వగ్రామం నుంచి అనంతపురం జిల్లా నేరడిగొండకు కాలినడకన వెళ్లారు. అక్కడ మొక్కులు చెల్లించిన తర్వాత కాలినడకన ఇంటికి తిరుగు ప్రయాణమైన ఆ దంపతులు శు క్రవారం రాత్రికి సంగారెడ్డి జిల్లా ఫసల్‌వాది గ్రామానికి చేరుకున్నారు.

# ప్రజలు ఎవరు అపోహలకు గురికావద్దు

- రిజర్వాయర్ లో కోళ్లు వేసిన సమస్య రాగానే మల్టీ డిసిప్లీనరీ టీం ను ఏర్పాటు
- ఇప్పటివరకు నీరు ఎలాంటి కలుషితం కాలేదు
- లూసిడ్ కంపెనీకి నీటి శాంపిళ్ళు
- నిందితుడిపై 133 సెక్షన్ ప్రకారం చట్టపరమైన చర్యలు
- పది రోజుల్లో చుట్టుపక్కల పౌల్ట్రీ ఫామ్ లలో బతికున్న కోళ్లకు స్వాబ్ టెస్టులు
- ఇందుకోసం ప్రత్యేకించి వెటర్నరీ టీం ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- అక్కంపల్లి రిజర్వాయర్ ను సందర్శించిన కలెక్టర్



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో మృతి చెందిన కోళ్లను వేసిన సంఘటన పట్ల ప్రజలు ఎవరు అపోహలకు గురికావద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. రిజర్వాయర్ లో మృతి చెందిన కోళ్లు వేసిన సమస్య తమ దృష్టికి వచ్చిన వెంటనే ఇరిగేషన్, పోలీస్, రెవెన్యూ, వెటర్నరీ, జలమండలి తరఫున మల్టీ డిసిప్లీనరీ టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని, వీరితోపాటు, మూడవ పార్టీకి చెందిన లూసిడ్ కంపెనీకి నీటి శాంపిళ్లను...

మిగతా 9లో...

# చెడు వ్యసనాల బారిన పడవద్దు : ఎస్సై ఆంతిరెడ్డి

**డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు**

**పోలీసు కళాబృందం తో అవగాహన కార్యక్రమం**

**భవిష్యత్తు యువత దే అంటూ మార్గనిర్దేశం చేసిన ఎస్సై ఆంతిరెడ్డి**



**చింతలపాలెం ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, యువత పూర్తి అవగాహన కలిగి ఉండాలని చింతలపాలెం ఎస్సై ఆంతిరెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు చింతలపాలెం మండలం దొండపాడు గ్రామం లోని డిఏవి శ్రీ విష్ణు విద్యా నికేతన్ హై స్కూల్ లో డ్రగ్స్, సైబర్ నేరాల పై ఎస్సై ఆంతిరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. పోలీసు కళాబృందం వారు ఆటపాటలతో డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు వంటి చట్ట వ్యతిరేక చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు అంతర్జాలాన్ని విజ్ఞానం పెంపొందించుకోవడం కోసం మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, ఫోన్ లలో ఓటీపీ, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్ లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నంబర్ కు డయల్ చేయాలన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. గంజాయి, మత్తు మందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిఏవి శ్రీ విష్ణు విద్యా నికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ సంగీత, జువారి సిమెంట్ మేనేజ్మెంట్ ఉద్యోగులు, అకౌంట్స్ డిపార్ట్మెంట్ రామ్మూర్తి, జువారి సెక్యూరిటీ ఇన్చార్జి రాము, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, క్రిష్ణ, చారి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దళిత క్రిమిలేయర్లు స్వచ్ఛందంగా రిజర్వేషన్లను విరమించుకోవాలి

**బిఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్ అభ్యర్థన**

**పిఆర్పిఎస్ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఉద్ఘాటన**



**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:** గత 1952 నుండి సుదీర్ఘకాలంగా దేశంలో రిజర్వేషన్లను పొందుతున్న దళిత సంపన్నులు క్రిమిలేయర్లు (దళిత సంపన్నులు) తమ కుటుంబాలకు రిజర్వేషన్లు వర్తించకుండా తనంతటతామే స్వచ్ఛందంగా తప్పుకుని సమాజంలో నేటికీ ఎటువంటి ఫలాలు అందకుండా ఉన్న పేద దళిత వర్గాలకు అవకాశాలను ఇవ్వాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బిఎల్ఎఫ్) రాష్ట్ర చైర్మన్ అన్నారు. శనివారం నల్లగొండలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో ప్రజా పోరాట సమితి (పిఆర్పిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్, రాజకీయ విశ్లేషకులు గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ దళిత కులాలు పరిమితమైన తమ అవకాశాల కోసం ఒకరికొకరు పోట్లాడుకోకుండా, సంఘటితమై, సమైక్యమై, ఈ దేశాన్ని దోపిడీ చేస్తున్న అగ్రవర్ణ, అగ్రకులాలకు వ్యతిరేకంగా మూకుమ్మడిగా పోరాడాలని, అప్పుడు మాత్రమే వారికి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. పరిమిత ఫలాల గురించి తగువులాడుకోవద్దని, భవిష్యత్తులో రాజ్యాధికారం వైపు ప్రయాణం సాగించాలని అన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం అఖిలభారత నాయకులు చక్రహరి రామరాజు, నల్లగొండ మాజీ మున్సిపల్ మార్కెట్ చైర్మన్ బొర్ర సుధాకర్, బిసిపి. రాష్ట్ర కార్యదర్శి కే. పర్వతాలు, బీసీ. సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ నేత, ముదిరాజ్ రాష్ట్ర నాయకులు సోమా మల్లయ్య, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ రాష్ట్ర కార్యదర్శి ముంగునూరు సైదులు, మాల మహానాడు ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి గోలి సైదులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కత్తుల పరుశరాములు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు నేలపట్ల రమేష్, గంగపుత్ర జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్న కుమార్, గంగపుత్ర, బిఎల్పి. రాష్ట్ర నాయకులు మారోజు సునీల్ కుమార్, కత్తుల యాదయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొప్పని యాదయ్య, పిఆర్పి ఎస్ జిల్లా నాయకులు గ్యార సాలయ్య, అంగరక్క సైదులు, తదితరులు పాల్గొని మాట్లాడుతు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఉపకులాలలో సంపన్నులైన వారు రిజర్వేషన్లను పొందడం వల్ల తమకు కలిగిన ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని ఆయా సంపన్న వర్గాలు తమంతట తాము రిజర్వేషన్ అవకాశాల నుండి తప్పుకుని చైతన్యాన్ని ప్రదర్శించాలని, రానున్న కాలంలో రిజర్వేషన్లను అవకాశంగా తీసుకుని ఉపయోగించుకున్న వారు వారి సంపదకు రిజర్వేషన్ కారణం అయినందున వారి భావితరాలకు రిజర్వేషన్ అవకాశాలను లేకుండా జనరల్ కేటగిరీలోకి వెళ్లాలని రౌండ్ టేబుల్ సమావేశంలో ఏకోన్ముఖంగా, ఏకగ్రీవ అభిప్రాయానికి వచ్చారు.

## జడ్పిటిసి ఎంపిటిసి

## తుది జాబితా విడుదల : ఎంపీడీవో

**అడ్డగూడూరు ఫిబ్రవరి15 (ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో లోని ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించిన 44 పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను ఎంపీడీవో శంకరయ్య ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం నోటీస్ బోర్డు యందు ప్రచురించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, ఎంపీవో ప్రేమలత పంచాయతీ కార్యదర్శులు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ అష్టలక్ష్మి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 15,(ప్రజాజ్యోతి):**



మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమం ఆవరణలోని శ్రీ అష్ట లక్ష్మీ మందిర 11వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున అభిషేకం అనంతరం శ్రీ ఆదిలక్ష్మి నారాయణుల కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు. ఆలయ అర్చకులు అజయ్ పాఠక్, అజయ్ త్రిపాటి ల ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలు కనుల పండగ జరిపారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. మహిళా భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం పోశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్. కోశాధికారి మట్టయ్య,జానకి రాముడు , విక్రం,వాసు,అంజిబాబు, రవి, పద్మ భాగ్యలక్ష్మి, శారద కళ్యాణి అరుణ, సుకన్య పాల్గొన్నారు.

## మడేలయ్యా దేవాలయానికి 20 వేల విరాళం

**మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవితా విద్యాసాగర్**



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెం గ్రామంలో నిర్మిస్తున్న మడేలయ్యా దేవాలయానికి గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు శివరాత్రి కవిత విద్యాసాగర్ 20 వేల రూపాయలను విరాళంగా అందించారు. శనివారం తనను కలిసిన దేవాలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జినకల కిరణ్ కుమార్ దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు స్టేషనరి అందజేత

**భువనగిరి,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి)**



భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కేమల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా,రాజ్ కుమార్ కుమారుడు,5వ పుట్టినరోజు సందర్భంగా భువనగిరి, పట్టణంలోని సంక్షేమ బాలుర వసతి గృహం నందు అక్కడ ఉన్న విద్యార్థులకు రానున్న పరీక్షలకు మరియు వేసవిని దృష్టిలో,ఉంచుకొని వారికి అవసరమైన ఎగ్జామ్ పాడ్స్ పెన్సిల్,బాక్స్ వాటర్ బాటిల్ మరియు స్టేషనరి అంద జేయడం జరిగింది.తమ కుమారుడు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు వరికి అవసరమైన వస్తు వులను,చేతుల మీదగా డాక్టర్ చావా రాజ్ కుమార్ మరియు, వారి సతీమణి డాక్టర్ చావా అసలేష కుమార్తె ఆకృతి, హాస్టల్ వార్డెన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా, హాస్టల్ నందు కేక్ కట్ చేసి,పుట్టినరోజు వేడుకలను నిర్వహించి చిన్నారులతో కొంత సమయం గడిపి వారికి రానున్న పరీక్ష లను ఉద్దేశించి బాగా చదువు కొని మంచి మార్కులు సాధించ వలసిందిగా డాక్టర్ వారిని, అభినందించారు. తమకు బహుమతులన్నీ అందజేసి నందుకు విద్యార్థులు డాక్టర్ కి, మరియు బాలుడికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమంలో హాస్టల్ ఇన్చార్జ్ ఆనంద్ మరియు సిబ్బంది అదేవిధంగా ఆసుపత్రి సిబ్బంది శ్రీనివాస్ సాయి పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**ఎంపీడీవో సంజీవయ్య**

**నడిగూడెం, ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి:**



ఉపాధి హామీ కూలీలకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం డిఆర్డిఏ ద్వారా సమీకృత వ్యవసాయంపై అందిస్తున్న ఉన్నతీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి దాసరి సంజీవయ్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు డిఆర్టిఏ ఆధ్వర్యంలో ఉపాధి హామీలో వంద రోజుల పని దినాలు పూర్తి చేసుకున్న కూలీలకు ఒకరోజు శిక్షణలో భాగంగా సమీకృత వ్యవసాయంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. శిక్షణలో కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపెల్లి శాస్త్రవేత్త డా..నరేష్ ఉన్నతీ శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ డిపిఎం రత్తయ్య, ఏపిఎం రామలక్ష్మి, డిఆర్డిఏ ట్రైనర్స్ శంకర్, రాము, నాగరాజు, ఆర్గనైజర్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు..

## క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 15,( ప్రజాజ్యోతి):**



దామరచర్ల మండలంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నందు వేస్ట్ ట్రీట్మెంట్ ప్లాంట్ లో జరిగిన ప్రమాదంలో వేడి బూడిద మీద పడి గాయపడి హైదారాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న క్షతగాత్రులను శనివారం తెల్లవారుజామున మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పరామర్శించారు. వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం బీహెచ్ఈఎల్ అధికారులు, పవర్ మెక్ కంపినీ కంట్రాక్టర్ సత్యనారాయణ కి ఫోన్ చేసి గాయపడిన వారికి కావాల్సిన అన్ని వైద్య సేవలు దగ్గరుండి చూసుకోవాలని కోరారు. అందులో తీవ్రంగా గాయపడిన ముగ్గురు రూపావత్ లింగ, హాథిరామ్, పాతులోత్ రూప్ల లు కోలుకొని తిరిగి ఇంటికి వచ్చే వరకు కావాల్సిన అన్ని సదుపాయాలు అందించాలని కాంట్రాక్టర్ ను డిమాండ్ చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## నడిగూడెంలో నేడు కరెంటు బంద్

**నడిగూడెం, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి:**



నడిగూడెం మండల కేంద్రంలో నేడు ఉదయం 8 మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ అధికారి కె సైదయ్య శనివారం తెలిపారు. నడిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో నడిగుడెం టౌన్ ఫీడర్ లో 11 కె.వి లైన్ కు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించే కార్యక్రమం నిమిత్తం అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# మస్జిద్ సరాయే మీరాలం బాధ్యతలు చేపట్టిన జిల్లా వక్ఫ్ ఇన్స్పెక్టర్ ఎం. డి. మహిమూద్



**మిర్యాలగూడ,ఫిబ్రవరి 15,(ప్రజాజ్యోతి) :**
మిర్యాలగూడ పట్టణంలోని మస్జిద్ సరాయే మీరాలం కమిటీ గడువు ముగిసిన తర్వాత రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డి) టాస్క్ ఫోర్స్ మహమ్మద్ ఆరీఫ్ అలీ ఖాన్ పర్యవేక్షణలో నల్లగొండ జిల్లా వక్ఫ్ ఇన్స్పెక్టర్ అండ్ ఆడిటర్ ఎండి. మహిమూద్ నిర్వహణ బాధ్యతలు శనివారం చేపట్టారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆదేశాలతో అధికారులు మిర్యాలగూడకు చేరుకుని ఆగస్టు 2024లో కమిటీ పదవీ కాలం ముగిసిన అధ్యక్షుడు ఎండి. మహమూద్ ఆలీకి ఫోన్ చేసి పిలిచిన రాక పోవడంతో పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. మస్జిద్ గదులలో, దుకాణాలలో ఉన్న వారు అద్దె వక్ఫ్ ఇన్స్పెక్టర్ కు ఇవ్వాలని కోరారు. గత 36 సంవత్సరాలుగా ఒక్కరే అధ్యక్షుడిగా కొనసాగుతుండటంతో ప్రార్థనాలకు వచ్చే వారు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, కలెక్టర్, సబ్ కలెక్టర్, బోర్డు చైర్మన్, సిఇఒకు ఫిర్యాదు చేయగా అధికారులు కదిలి వచ్చారు. కమిటీకి ఎన్నికల కోసం ప్రకటన జారీ చేస్తామని, పోటీ చేయాలనుకునే వారు ఏకగ్రీవంగా ఒక ప్యానెల్ సమర్పిస్తే వెంటనే ఆమోదం తెలిపే అవకాశం ఉందని రెండు, మూడు ప్యానెల్స్ వస్తే ఎన్నిక నిర్వహిస్తామని ఓఎస్డి పేర్కొన్నారు. మస్జిద్ కు వచ్చే వారి ఓటర్ జాబితా సిద్ధం చేసి ఎన్నిక నిర్వహిస్తామని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సయ్యద్ ఇబ్రహీం, లీగల్ అడ్వైజర్ ఎండి. ఇమ్రాన్, సర్వేయర్ ఎండి. వాజిద్, ముసలియన్లున్నారు.

# చప్పట్ల కోసం కాదు.... చైతన్యం కోసం పనిచేద్దాం...!

**ఉత్సవాల లో జై కొట్టడం కాదు....జాతి భవిష్యత్తు కోసం కలిసి పోరాడుదాం..!!**

**సేవాలాల్ ఉత్సవాలలో ఉర్రుతలూగించిన స్కైలాబ్ నాయక్ ప్రసంగం**



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 15,( ప్రజాజ్యోతి ):**
ఉత్సవాలప్పుడు మనమంతా ఐక్యంగా ఉండాలంటూ జై కొట్టడం కాదు.. జాతి భవిష్యత్తు కోసం కలిసి నడవాలంటూ... చప్పట్ల కోసం కాదు.. చైతన్యం కోసం పనిచేయాలంటూ తనదైన వాగ్దాటితో... సభ లో ఉర్రూతలూగించారు పీసీసీ కార్యదర్శి ధీరావత్ స్కైలాబ్ నాయక్. తండ్రి రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ఫైర్ బ్రాండ్ గా పేరుగాంచిన స్కైలాబ్ నాయక్ శనివారం జరిగిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల వేడుక సభలో తనదైన బాణీలో ప్రసంగించారు. ఆనాడు గిరిజన జాతిని ఏకం చేసేందుకు సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రయత్నం చేశాడని గొప్పగా చెప్పుకునే గిరిజన నాయకులు, రాజకీయ జెండాల కింద చేరి తమ జాతిలో ఐక్యత మాత్రం తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేయడం లేదంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. నియోజకవర్గ రాజకీయ నాయకుల భవిష్యత్తును నిర్దేశించడంలో గిరిజన ఓట్లే కీలకమని, అత్యధికమని తెలిసినప్పటికీ తమ జాతిలో రాజకీయంగా ఎదిగే నాయకులకు సపోర్ట్ చేయకుండా ఇతర నాయకులకు జై కొట్టి పబ్బం గడుపుకుంటున్నారు కొందరంటూ అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఐక్యత ఎలా వస్తుందని అన్నారు. తమ జాతి అభివృద్ధి కోసం కృషి చేయండి అంటూ ఇతర నాయకులను వేడుకోవాల్సిన దౌర్భాగ్యం మనకెందుకన్నారు. చట్టసభల్లో మనవారిని పంపిస్తే జాతి దానంతటదే అభివృద్ధి చెందుతుందని భవిష్యత్ తరాల కోసం అందరూ ఐక్యమత్యం పాటించాలని కోరారు. సభలు, సమావేశాలప్పుడు చప్పట్ల కోసం ఐకమత్యం గురించి మాటలు మాట్లాడటం కాదని, సమయం వచ్చినప్పుడు పార్టీ జెండాల కతీతంగా అందరూ ఏకం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. స్కైలాబ్ ప్రసంగానికి సభలో చప్పట్లు, ఈలలతో మారుమోగాయి . తనకు మాట్లాడటం ఇష్టం లేదంటూనే అందరికీ తనదైన శైలిలో చురకలు వేశారు.

# భర్తీ కి నోచుకోని ఖాళీలు...

## ఇన్చార్జిలో పాలనలో అంగన్వాడీలు అస్తవ్యస్తం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి):**
మిర్యాలగూడ సమీకృత శిశు మహిళా సంక్షేమ (ఐసిడిఎస్) అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని సుమారు 14 అంగన్వాడి కేంద్రాల్లో టీచర్స్ పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఇన్చార్జిల పర్యవేక్షణలో అస్తవ్యస్తంగా సాగుతున్నాయి. ప్రాజెక్టు పరిధిలో కొన్ని అంగన్వాడిల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రారంభించినట్టు తెలిసింది. వాటిలో బోధన టీచర్లను బోధన చేయాల్సి ఉంటుంది. అయితే ఈ విద్యాసంవత్సరం ఏదో విధంగా గడిచి పోతుంది. వచ్చే విద్యాసంవత్సరం నుండి అన్ని అంగన్వాడిల్లో ప్రారంభించే అవకాశం ఉంది.

అయితే మిర్యాలగూడ ప్రాజెక్టు పరిధిలోనే సంవత్సరం నుంచి 14 పోస్టులు ఖాళీలుంటే వేరే ప్రాజెక్టు పరిధిలో ఇంకా ఎన్నీ పోస్టులున్నాయో మరి ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ఎలా సాగుతుందని ప్రజలు అంటున్నారు. ఇన్చార్జిలుగా ఉండి అంగన్వాడిల్లో పాలన చూడాల్సిన అదనపు బాధ్యత వారిపై ఉంది. ఇన్ని ఖాళీలు ఉంటే ఎలా అని అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. అదేవిధంగా అంగన్వాడి ఆయాల పోస్టులు 58 వరకు ఖాళీలున్నాయి. ఇటీవల అర్హత ఉన్న 29 మంది ఆయాలు మినీ అంగన్వాడి టీచర్స్ గా పదోన్నతి పొందడం వల్ల ఖాళీలు పెరిగాయి. టీచర్లు లేని ఆయాలు, ఆయాలు లేని చోట టీచర్లు బాధ్యతలు నిర్వహిస్తూ అంగన్వాడి బండిని నడుపుతున్నారు. ఈ విధంగా ఉంటే సజావుగా ఎలా సాగుతాయని తల్లిదండ్రులు అంటున్నారు. వెంటనే ఖాళీలు భర్తీ చేసి అంగన్వాడీలను సమర్ధవంతంగా నడపాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత దృష్టికి తీసుకురాగా ఖాళీల గురించి ఉన్నతాధికారులకు నివేదిస్తున్నట్టు తెలిపారు. ఖాళీలలో ఇంచార్జీలుఏ లోటు రాకుండా సమర్థవంతంగా పని చేస్తున్నారని ఆమె తెలిపారు. ఎన్నికల కోడ్ పూర్తి కాగానే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలసి ఉందని అనంతరం భర్తీ చేసేందుకు చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు ఆమె తెలిపారు.

# ప్రభుత్వం ట్రిపుల్ ఆర్ బాధితులను పట్టించుకోవడం లేదు

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి త్రిబుల్ ఆర్ బాధితులకు అండగా నిలవాలి**

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే**

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



**చౌటుప్పల్, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి)**
కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా ట్రీపుల్ ఆర్ బాధితులను పట్టించుకోవడం లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. శుక్రవారం ఖమ్మం లో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం లో పాల్గొనేందుకు వెళుతున్న ఆమెకు కొయ్యల గూడెం వద్ద మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో త్రిబుల్ ఆర్ రైతులకు అండగా ఉంటానని చెప్పి వారి గోడును పట్టించుకోవడం లేదాన్నారు. త్రిబుల్ ఆర్ బాధితులను సమస్యలను తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి త్రిబుల్ ఆర్ బాధితుల విషయంలో చొరవ తీసుకోవాలన్నారు. మునుగోడు నియోజక వర్గంలో ఉన్న కార్యకర్తలు ప్రజల ట్రిపుల్ ఆర్ బాధితుల పక్షాన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బొల్ల శివశంకర్, చింతల దామోదర్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, ఢిల్లీ మాధవరెడ్డి రెడ్డి, బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, పిల్లమర్రి సాయి, ఆల్మసి పేట రామకృష్ణ, బొడ్డు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటన

**ఎంపీడీవో కార్యాలయంలో ప్రదర్శించిన ఓటర్ల జాబితా**

**మండలంలో 34 వేల 555 మంది ఓటర్లు**



**తుంగతుర్తి, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి)**
మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి శనివారం ఓటర్ జాబితాను మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో శేష్ కుమార్ ప్రకటించారు. ఈ మేరకు నోటీస్ పోటీల వద్ద ఓటర్ల జాబితాలు ఉంచారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నిక కోసం ఇప్పటికే పంచాయతీల వారీగా జాబితాను సిద్ధం చేసినట్లు తెలిపారు. దీనిని ప్రామాణికంగా తీసుకుని అదనంగా వచ్చిన ఓటర్ల సంఖ్యతో తుది జాబితాను విడుదల చేసినట్లు చెప్పారు. అదేవిధంగా ఓటర్ల జాబితా పై వచ్చిన ఫిర్యాదులను అభ్యంతరాలను స్వీకరించినట్లు పేర్కొన్నారు. మండలంలో మొత్తం 60 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు కానున్నట్లు తెలిపారు. మండలంలో మొత్తం 34,555 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు17282 మంది, మహిళలు17273 మంది ఉన్నారు. 12 ఎంపీటీసీల స్థానాలకు గాను గ్రామాల వారిగా ఓటర్ల సంఖ్య వెంపటి 3586, గొట్టిపర్తి 3541, అన్నారం 3438, వెలుగు పల్లి 3438, బండ రామారం 2348, రామన్నగూడెం 1335, తుంగతుర్తి(1) 2669, తుంగతుర్తి (2)2673, గానుగ బండ 3220, రావులపల్లి 3779, కొత్తగూడెం 2426, సంగెం 2181 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు.

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు

**బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**
బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని జివివి ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపిపి ధరావత్ వీరన్న నాయక్ కన్వీనర్‌గా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బంజారాల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం కృషి చేశారని అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడమే కాకుండా బంజారా ఉద్యోగులకు సెలవుదినంగా ప్రకటించారని తెలిపారు. బంజారాలకు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు బంజారా నాయకులు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఒకే జాతి, ఒకే బాట, ఒకే మాట అనే సిద్ధాంతం భోధించారని, బంజారాలు ఐక్యమత్యంతో జీవించాలని, పేదలకు, కష్టాలలో ఉన్న వారికి అండగా నిలవాలని అన్నారు. బంజారాలు తమ భాషకు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పెళ్లికాని అమ్మాయిల చేత తీజ్ పండుగ జరిపిస్తారని, వారికి త్వరగా వివాహం జరగాలని కుటుంబ సభ్యులు పూజలు చేస్తారని అన్నారు. బంజారాలు విద్యావంతులు కావాలని, చెడు వ్యసానాలకు దూరంగా ఉండాలని సేవాలాల్ భోధించారని, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బంజారా జాతిని ఏకం చేసి పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, పెన్ పహాడ్ తహశీల్దార్ లాలు, ఆత్మకూర్(ఎస్) తహశీల్దార్ హరిశ్చంద్ర ప్రసాద్, చివ్వెంల తహశీల్దార్ కృష్ణయ్య, చిలుకూరు ఎంపిడివో హరిసింగ్ నాయక్, కో కో కన్వీనర్ జాటోతు రాజేష్ నాయక్, ధారాసింగ్ నాయక్, మంగ్తా నాయక్, అజయ్ నాయక్, ఛత్రు నాయక్, వెంకటేష్, నాగు నాయక్, సైదా నాయక్, విమలా భాయి, స్వప్న, లింగా నాయక్, గోపి, పాండు, బాలు నాయక్, వాంకుడోతు వెంకన్న తదితరులు పాల్గొన్నారు .

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ఎద్దుల పందాలు

**ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి**




**హాలియా, ఫిబ్రవరి15(ప్రజా జ్యోతి) :**
సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ఎద్దుల పందెములని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మారేపల్లి గ్రామంలో అతి పురాతన ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా సందర్భంగా దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎడ్ల పందెములను ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణలో జాతరలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది అంజాద్ ఖాన్, అనుముల యాదయ్య, మారేపల్లి క్రాంతి, మెండే ఏడుకొండలు, రుద్రాక్షి బిక్షపతి, దేవాలయ చైర్మన్ గడిదే శ్రీను, భీమా నాయక్, గండే వెంకటయ్య, యాదయ్య, నక్క దుర్గా శంకర్, అయితరాజు నాగరాజు, గణపతి వెంకన్న, మల్లేష్, సురేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# బంజారాలకు మార్గదర్శి సంత్ సేవాలాల్ మహారాజ్

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్**


**తుంగతుర్తి, ఫిబ్రవరి 15, (ప్రజా జ్యోతి)**



కారణజన్ముడు సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ బంజారాలకు ఆరాధ్య దైవంగా నిలిచాడని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు. శనివారం మండల పరిధిలోని దేవుని గుట్ట తండాలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286 జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి పూజలు చేశారు. సమాజ శ్రేయస్సు కోసం సంతు సేవాలాల్ చూపిన మార్గం ఆదర్శనీయమని అన్నారు. ఆయన బోధించిన బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. ఈ సందర్భంగా పాయసం పప్పు అన్నం తో వండిన పదార్థాన్ని హోమము తో నైవేద్యం సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంతు సేవాలాల్ జయంతి అధ్యక్షుడు భాస్కర్, బాలాజీ గుగులోతు కాలు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ఉప్పుల రాంబాబు, పెద్ద బోయిన అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మండలంలో ఎంపీటీసీ, జడ్పిటీసి ఎన్నికలకు 99 పోలింగ్ కేంద్రాలు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి):**



ఎంపీటీసీ జెడ్పిటిసి – 2025 ఎన్నికలు నిర్వహించుట కొరకు పోలింగ్ కేంద్రాల తుది జాబితా శనివారం మండల ప్రజా పరిషత్తు కార్యాలయములో ప్రజల కోసం నోటీసు బోర్డుపై పెట్టామని ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ తెలిపారు. మండలము యందు 19 ఎంపీటీసీ స్థానములు ఉన్నవన్నారు అందులో 27,488 మంది పురుషులు, 28,467 మంది స్త్రీలు, 7 ఇతరులు మొత్తం 55,962 మంది ఓటర్లు నమోదు అయి ఉన్నారన్నారు. మిర్యాలగూడ మండలంలో మొత్తం 99 పోలింగ్ కేంద్రములు ఏర్పాటు చేశామన్నారు.

# గ్రామాల్లోని ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రులను సద్వినియోగం చేసుకోవాలి

### డిస్ట్రిక్ జూనియర్ నేషనల్ స్టాటికల్ అధికారి సుంకరి సురేష్

**నిడమనూరు,ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** గ్రామాల్లోని ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రులను సద్వినియోగం చేసుకోవాలని డిస్ట్రిక్ జూనియర్ నేషనల్ స్టాటికల్ అధికారి సురేష్ సుంకరి అన్నారు. ప్రతి ఏడాది కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యంలో నిర్వహించే సర్వేలో భాగంగా నిడమనూరు మండలంలోని శాఖాపురం గ్రామంలో శనివారం హెల్త్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లోని ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్తాన్నారా.. లేక ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తున్నారా... ఎందుకు ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లడం లేదు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లడానికి కారణాలను సర్వే నిర్వహిస్తున్నాము అని పేర్కొన్నారు. ఒకవేళ ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లితే ఎంత ఖర్చు చేస్తున్నారు.. ఇన్స్యూరెన్స్ ఏమైనా ఉన్నదా.. సొంతంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని పరిశీలిస్తున్నా మన్నారు. అదేవిధంగా డిజిటల్ ను ఏవిధంగా ఉపయోగిస్తున్నారని అనేది తెలుసుకుంటా మన్నారు. అదేవిధంగా మండలంలోని 245 నివాసాలకు గాను పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించారు.అనంతరంఈ సర్వే లో 16నివాసాలకు సంబంధించిన కుటుంబాలను ఎంపిక చేస్తారు. ఈ కుటుంబాలల్లో 8 కుటుంబాలను హెల్త్ డిపార్ట్మెంట్ ఎంపిక



చేస్తారు.అదేవిధంగా మిగితా 8 కుటుంబాలను డిజిటల్ సర్వే లో ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో నిడమనూరు మండలంలో శాఖాపురం, పెద్దవూర మండలంలో పులిచర్ల వెల్మగూడెం,చండూరు మండలంలో ఇడికుడ ,మునుగోడు , శాలిగౌరారం మండలంలో మనిమద్దె, నార్కట్ పల్లి మండలంలో మాడఎడవెల్లి, త్రిపురారం మండలంలో బృందావన పురం,వేములపల్లి మండలంలో తిమ్మారెడ్డి గూడెం , చింతపల్లి మండలంలో హనుమంతు పల్లి, చిట్యాల మండలంలో శివన్న గూడెం ఎంపికైన మండలాలల్లోని పలు గ్రామాల్లో గడపగడపకు తిరిగి సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో సూపర్ వైజర్ స్టేలా,ఏఎన్ఎం యునిక్,ఆశా వర్కర్ బారెడ్డి అనుషారెడ్డి, వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది,తదితరులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### - చలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి - ఏఐ కేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్



**తుంగతుర్తి, ఫిబ్రవరి 15, (ప్రజా జ్యోతి)** ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు హామీలను అమలు చేసే వరకు వదిలిపెట్టమని,ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐ కేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గోడపత్రికలు ఆవిష్కరించి మాట్లాడారు.

అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల నాడు ప్రకటించిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటై 14 నెలలు పూర్తవుతున్నా ఇప్పటివరకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వెంటనే ఇల్లులేని పేదలందరికీ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు.షరతులు లేకుండా రెండు లక్షల రైతు రుణమాఫీ చేయాలన్నారు.రైతు భరోసా15 వేలు, కల్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం కలిపి ఇవ్వాలన్నారు. ఇవేకాక 420 హామీలను ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి వాటి ఊసెత్తడం లేదన్నారు. రోజుకో పార్టీలు మారే దొంగలను పార్టీలో చేర్చుకోవడంలో ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో లేదన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అనేక అవకతవకలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పంటలు సరిగా పండక పెట్టుబడులు రాక అప్పుల పాలవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా సంపదను లూటీ చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందన్నారు. వెంటనే ఇచ్చిన హామీల అమలుకై ఆరు గ్యారెంటీలను తక్షణం అమలు చేసే వరకు ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు, తడకమల్ల సంజీవ్, రైతు-కూలి సంఘం మండల నాయకులు జలగం లక్ష్మయ్య, జి.రవీందర్, ఎం శ్రీను, జి. సోములు, ఎస్.కె యూసుఫ్, బిక్షంలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ నాయకుడు మాజీ ఎంపీ ధర్మ బిక్షం

### జయంతిలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి) :** మాజీ ఎంపీ దిగవంగత ధర్మ బిక్షం ఆదర్శ నాయకుడని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శనివారం ధర్మ బిక్షం 103వ జయంతి గీతా కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ధర్మబిక్షం విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని ఎందరికో ఆదర్శంగా నిలిచాడు అన్నారు. నాడు నిజాం సర్కార్ ప్రజలను పెడుతున్న ఇబ్బందులను వివరిస్తూ పోరాటాలకు నాయకత్వం వహించాడన్నారు. గీతా కార్మికుల కోసం ఎన్నో పోరాటాలు చేసి కల్లుగీత సొసైటీలను ఏర్పాటు చేయించాడని తెలిపారు. గీతా కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే ప్రభుత్వం ఎక్స్గ్రేషియాను సాధించాడన్నారు. 50 సంవత్సరాలకే పెన్షన్ ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించాడని తెలిపారు. నిరంతరం పేద ప్రజల కోసం భూ పోరాటాలు చేశాడని కొనియాడారు. సర్పంచుల సంఘం రాష్ట్ర జాక్ అధ్యక్షుడు యాదయ్య గౌడ్, గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి, నాయకులు బద్దం యాదయ్య, నీల గాలయ్య, మోగుదాల సత్తయ్య, పాలకూర సతీష్, రాపర్తి కరుణాకర్, కలకొండ సంజీవ, కొరిమిద్దె శ్రీనివాస్, నర్రి నరసింహ, మన్నే ఇంద్రసేనారెడ్డి, మన్నె చిత్ర సేనా రెడ్డి, కట్టెల బిక్షపతి, రాపర్తి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# వాట్సాప్ లో సమాచారం చేరవేయాలి

**నిడమనూరు, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఎక్కడైనా విపరీతంగా పక్షులు చనిపోయి నట్లు గుర్తించిన వెంటనే పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసి 9100797300 వాట్సాప్ నెంబర్ కు వెంటనే సమాచారం అందించాలని త్రిపురారం మండల పశు వైధ్యాదికారి డాక్టర్ నాగేందర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 9100797800 వాట్సాప్ నెంబర్ ను సద్వినియెగం చేసుకోవాలన్నారు.

## క్రీడలతో యువతలో స్నేహ భావం

# పెరుగుతుంది : ఏఎస్పీ మౌనిక



**నల్గొండ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)** నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్- యువతేజం కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ముఖ్య అతిథిగా ఏఎస్పి మౌనిక హాజరై ప్రారంభించారు.జిల్లా స్థాయి కబడ్డీ పోటీలోమాట్లాడుతూ... కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ఏర్పాటు చేసిన క్రీడల వల్ల గ్రామీణ యువతకు పోలీసులకు మధ్య స్నేహభావం పెరుగుతుందని అన్నారు.ముఖ్యంగా యువత చెడు మార్గంలో పక్కదారి పట్టకుండా సక్రమ మార్గంలో ఉండేందుకు ఎంతో దోహదపడతాయని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసం,శారీరక దారుఢ్యం కలుగుతుందని అన్నారు.ఆటలలో గెలుపోటములు సహజమని ఆటలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.మిషన్ యువ తేజం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా యువత ఎంతో ఉత్సాహవంతంగా ఉన్నది అని అన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శివరాం రెడ్డి సీఐ వేమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది యువత పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బీసీ అభ్యర్థి

# పూల రవీందర్ ను గెలిపించాలి

### బీసీల సత్తాను చూపించాలి

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి) :** త్వరలో జరిగే నల్లగొండ ఖమ్మం వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి పూల రవీందర్ ను గెలిపించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీలు అసెంబ్లీలో కేవలం 19 మంది మాత్రమే ఉన్నారని 44 మంది ఓసి అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా ఉన్నారన్నారు. బీసీ అభ్యర్థిని గెలిపిస్తేనే బీసీల సత్తా పాలకులకు తెలుస్తుందన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అందరూ ఓసి అభ్యర్థులను పోటీకి నిలబెట్టారని ఒకే ఒక అభ్యర్థి పూల రవీందర్ బీసీల తరఫున ఎన్నికల బరిలో నిలిచాడు అన్నారు. బీసీలంతా ఏకమై పూల రవీందర్ ను గెలిపిస్తే తెలంగాణలో భవిష్యత్తు రాజకీయ ముఖచిత్రం మారిపోతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు వీరమల్ల కార్తీక్, నాయకులు వెంకటేష్ గౌడ్, నీళ్ల లింగస్వామి, కొల్లూరు నవీన్, జాజుల భాస్కర్, యాదగిరి, ప్రవీణ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు క్రీడల్లో రాణించాలి

**మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు**



పెన్ పహాడ్ ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న తెలుగు రాష్ట్రాల స్థాయి మహిళా కబడ్డీ క్రీడలు నాలుగో రోజు కొనసాగాయి. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూముల భుజంగరావు శనివారం జాతరకు విచ్చేసి శ్రీలక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్రస్థాయి మహిళ ఇన్విటేషన్ కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు క్రీడల్లో రాణించడం సంతోషంగా ఉందని బాలికలకు చిన్నతనం నుండే క్రీడల్లో ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధానకార్యదర్శి దొంతగాని రాంబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, మాజీ ఎంపిటిసి జులకంటి వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, వెన్న సైదిరెడ్డి, విలాసకవి వెంకటరాజు, అన్నెం నాగ సతీష్ , అన్నెం విజయ్ గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన సమగ్ర శిక్షా ఉద్యోగులకు 20 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

**విద్యా శాఖకు ఎన్నో సేవలు చేస్తూ**

**ఇద్దరు సీఆర్పీ లకు కొవత్తులతో నివాళులు అర్పించారు**

**కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని**

**సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా**

నల్గొండ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద గడియారం సెంటర్ వద్ద రాష్ట్ర సంఘం పిలుపుమేరకు నిన్న విధి నిర్వహణలో మరణించిన మెదక్ జిల్లా చేగుంట మండల ఉద్యోగులు దేవసోత్ రమేష్ నాయక్, ఎర్ర శ్రీనివాస్ ఇద్దరు సీఆర్పీ లకు కొవత్తులతో నివాళులు అర్పించారు. నిన్న కాంప్లెక్స్ లో విధులు నిర్వహించిన అనంతరం మండల విద్యా వనరుల కేంద్రం కు వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు సీఆర్పీలు మరణించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగాని రాజు మాట్లాడుతూ ప్రభుత్వం మరియు అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి చనిపోయిన ఇద్దరు సీఆర్పీలు అత్యంత కడు పేదవాళ్ళు అని ఒకరికి ఇద్దరు,ఇంకొకరికి ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారని ఇరు కుటుంబాలకు 20 లక్షల ఎక్స్ గ్రేషియా వెంటనే ప్రకటిస్తూ , వారి కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. గత 14-15 సంవత్సరాలుగా, విద్యా శాఖకు ఎన్నో సేవలు చేస్తూ



చాలీ చాలని వేతనాలతో కుటుంబాలను ఈడుస్తున్నా ఏళ్ల తరబడి వెట్టి చాకిరీకి గురి అవుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల వెతలు ఈ ప్రజా ప్రభుత్వంలో తీరుతాయని అనుకున్నామని అవి నెరవేరక ఎంతో మనోవేదనకు గురి ఐతున్నమని వాపోయారు. ప్రభుత్వం సమ్మె కాలంలో ఇచ్చిన మాట ప్రకారం ఎక్స్ గ్రేషియా మరియు నాన్ ఫైనాన్షియల్ హామీలను వెంటనే అమలు పరచాలని కోరారు. ఈ కార్యమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగాని రాజు, ఎస్ బిక్షం చరక వెంకట కృష్ణ, ఇటిక్యాల రమేష్, బొజ్జ శంకర్, లక్ష్మీ, శోభా,అజిమ్ బాబా జహంగీర్ భాష, ఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చీదేళ్ల శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరలో మహా అన్నదాన కార్యక్రమం




పెన్ పహాడ్ ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి): మండల పరిధిలోని చిదేళ్ల గ్రామములో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర కార్యక్రమంలో భాగంగా శనివారం మెడిసిన మెట్ల శివ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దేవాలయ కమిటీ చైర్మన్ మేదురు నర్సిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి, మాజీసర్పంచ్ ప రెడ్డి సీతారాం రెడ్డి, మాజీ ఎంపిటిసి జులకంటి వెంకటరెడ్డి, కీర్తి ఎలమంచయ్య, కీర్తి వెంకట్రావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానముల కన్నా అన్నదానం గొప్పదని ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మెడిసిన మెట్ల శివ ధాన్యం కమిషన్ వ్యాపారికి దేవాలయ కమిటీ తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపినారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ అన్నదాత సుఖీభవ: అని అన్నదాన ప్రభువును ఆశీర్వదించినారు. శనివారం భక్తులు భారీగా దేవతమూర్తులను దర్శించుకున్నారు . జాతర 17వ తారీఖున శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణ మహోత్సవం చంద్రపట్నం నిర్వహించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ దేశ గాని రాజీవ్ గాంధీ, మాజీ ఎంపీటీసీ గుర్రం అమృతా రెడ్డి, తంగేళ్ళగూడెం మాజీ సర్పంచ్ బాదే ఈశ్వరమ్మ ధర్మయ్య, దేశ గాని శ్రీనివాస్, వెన్న గోపిరెడ్డి, బిజిగ గోపి, కీర్తి శ్రీను, జాల సైదులు, గొట్టిపర్తి గోవింద్, బొమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, అనంతుల ఆంజనేయులు, షేక్ షాంద్, మునగవేటి వెంకటేష్ ,చేరాల బ్రహ్మాచారి, కొండమీది గోపి, పందుల నాగరాజు ,దేవరం ప్రభాకర్ రెడ్డి, కొండమీది ఎర్ర గోపయ్య, దేవాలయ పూజారి గోపయ్య మరియు దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):




సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డు సమీపంలో జ్యోతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన మామ లైఫ్ స్టైల్ మెన్స్ వేర్ షాపును శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ వినియోగదారుల మన్ననలు పొందాలని అన్నారు. అనంతరం నిర్వాహకులు వై. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తన తల్లిదండ్రులు చేతుల మీదుగా మామ లైఫ్ స్టైల్ మెన్స్ వేర్ షాపును ప్రారంభించినట్లు తెలిపారు. తమ షాప్ నందు మారుతున్న ట్రెండ్ కు అనుగుణంగా యువతకు నచ్చే విధంగా లేటెస్ట్ మోడల్ మెన్స్ వేర్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సూర్యాపేట పట్టణ,పరిసర ప్రాంత ప్రజలు తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి,స్వప్న రెడ్డి,చందు తేజ్, రాకేష్,సురేష్,రమేష్,రాజు-శ్యామ్, సంతోష్,విశ్వాస్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త కుటుంబానికి పెద్దన్నగా ఉండి ఆదుకుంటా

**కార్యకర్త కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గాదరి పరామర్శ**

తుంగతుర్తి, ఫిబ్రవరి 15,(ప్రజాజ్యోతి)



ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా పెద్దన్నగా ఉంటూ ఆ కుటుంబానికి అండగా ఉంటానని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త దళిత కల్లు గీత కార్మికుడు చింతకుంట్ల యాకయ్య ఇటీవల తాటి చెట్టు పైనుండి ప్రమాదవశాస్తు కిందపడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ శనివారం మృతుని నివాసానికి వెళ్లి యాకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యంగా ఉండాలని కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని రూ .10000 వేలు ఆర్థిక సహాయం అందజేసి ధైర్యం చెప్పారు. మాజీ ఎమ్మెల్యే వెంట టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్,జిల్లా నాయకులు కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, గుండగాని రాములు గౌడ్, చింతకుంట్ల మనోజ్, ప్రసాద్ బాలాజీ, వెంకన్న, పూలని, పూర్ణ నాయక్, గోపగాని శ్రీను, తడకమల్ల రవికుమార్, వెంకన్న, వెంకటేష్ మధు తదితరులు ఉన్నారు.

## ఘనంగా శోభన్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు

వలిగొండ ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి )



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ,మండలం నాతాళ్ళ గూడెం గ్రామానికి చెందిన నిమ్మల శోభన్ గౌడ్ జన్మదిన, వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన స్నేహితులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకు న్నారు. గ్రామంలో ఎవరికిఆపద ఉన్నా,తన వంతుసహాయంగా ఆదుకుంటున్న ఆయనను గ్రామస్థులు,స్నేహితులు అభినందించారు. ఈసందర్భంగా శాలువా కప్పి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటిపుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపు కోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## గిరిజన సంఘం ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

మఠంపల్లి ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి



గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను రాజ్యం గా ఆకులను కాపాడు కోవాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య పాండు నాయక్ అన్నారు. శనివారం మఠంపల్లి మండలంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజు 286 జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో అభివృద్ధికి విద్యా వైద్యం ఉపాధి కొరకు 10 శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బాలు నాయక్ జిల్లా నాయకులు స్వామి నాయక్ మాజీ జెడ్పిటిసి భూక్య సూర్య నాయక్ రాముడు గన్యా నాయక్ వీరన్న కొండాలకు పెద్దలు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ మార్గంలో నడవాలి మాజీ జెడ్పిటిసి జగన్ నాయక్

మఠంపల్లి ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి



మఠంపల్లి మండలంలోని బాదవ తండా గ్రామంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా భోగ్ బండారో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బానోతు జగన్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సోదరులందరూ సేవాలాల్ మహారాజ్ మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ బానోతు శ్రీను నాయక్, పూజారి బానోతు తావూరియా నాయక్, బానోతు దేవా నాయక్ పాల్గొన్నారు.

## కష్టపడితే కాదు..ఇష్టపడి చేస్తేనే మంచి ఫలితాలు వస్తాయి

- ట్రినిటీ పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ మీట్
- విద్యార్థులు ఉన్నతమైన లక్షణాలు ఎంచుకోవాలి

టేబుల్ టెన్నిస్ క్రీడాకారుని నైనా జైస్వాల్



చౌటుప్పల్ ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని టేబుల్ టెన్నిస్ క్రీడాకారుని నైనా జైస్వాల్ అన్నారు. శనివారం చౌటుప్పల్ ఆర్టీసీ బస్సు స్టాండ్ అవరణంలో ట్రినిటీ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి నైనా జైస్వాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక, క్రీడా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూతల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలంటే పిల్లలు ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశించుకో వాలన్నారు. పిల్లలు ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశించుకో వాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ప్రతీ రోజు కొంత సమయం కేటాయించి, వారితో విద్యాపరమైన సామాజిక అంశాలపై చర్చించడం ద్వారా వారిలో భయం పోతోందన్నారు. చదవుతో ఆటపాటలు కూడా చాలా అవసరం అన్నారు. విద్యార్థుల కళా ప్రదర్శన అద్భుతంగా ఉందని, ఇది ఇక్కడితో ఆగిపోకుండా చూడాలని పాఠశాల యాజమాన్యం సూచించారు. ఈ కార్యక్ర మంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, చౌటుప్పల్ మండలం విద్యాధికారి గురువ రావు, ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ డైరెక్టర్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవీబి కృష్ణారావు, పలువురు మాజీ కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

# మహిళలకు పోష్ యాక్ట్ 2013 పై అవగాహన అవసరం

- ఇంటర్నల్ కమిటీని ఏర్పాటు చేయాలి - అవగాహన కలిగించి ధైర్యం ఇవ్వాలి - జిల్లా కలెక్టర్ త్రిపాఠి




నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: ప్రతి మహిళ, ప్రతి ఉద్యోగి పోష్ యాక్ట్ 2013 పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. కార్యాలయ పరిధిలో ఇంటర్నల్ కమిటీని ఏర్పాటు చేయాలనీ, అలాగే అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. వేధింపులకు గురి అయితే భయపడి దాచకుండా ఫిర్యాదు చేసే విధంగా అవగాహన కలిగించి ధైర్యం ఇవ్వాలన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని ఉదయాదిత్య భవన్ లో పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధిక చట్టం పోష్ యాక్ట్ 2013 పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చట్టాన్ని తప్పుగా కూడా ఉపయోగించవద్దని, ఆడ పిల్లలు ఎంతో కష్టపడి చదువుకుని స్థాయికి వచ్చాక కూడా వేధింపులు ఎదుర్కోవడం అంటే చాలా బాధాకరమైన విషయం అన్నారు. ఇంటి నుండే ఆడ మగ పిల్లలు ఇద్దరిని సమానంగా పెంచాలి. సమాన న్యాయం గూర్చి నేర్పించాలని అన్నారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ దీప్తి మాట్లాడుతూ చట్టం 2013లో పార్లమెంట్ ఆమోదించడం జరిగినదనీ వివరించారు. ఈ చట్టం పట్ల విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి కె వి. కృష్ణవేణి మాట్లాడుతూ లసీసీ ను జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసామని, ఐసీసీ లను అన్ని మండల, పదిమందికి మించి పని చేస్తున్న పని ప్రదేశాలలో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మండల స్థాయిలో నోడల్ ఆఫీసర్స్ నీ నియమించి అసంఘటిత రంగంలో పనిచేసే మహిళలకు ఈ చట్టం ఉపయోగించుకునే విధానం పట్ల అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్జీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, మత్స్యశాఖ అధికారిని చరిత, హౌసింగ్ పిడి రాజకుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఇంటర్నల్ కమిటీ మెంబర్స్, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.


# ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంతు సేవాలాల్ జయంతి వేడుకలు

తుంగతుర్తి, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని గుడి తండ గ్రామంలో ఆరాధ్య ఫౌండేషన్ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జైపాల్ నాయక్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ 286 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువతులు, మహిళలతో బంజారా సాంప్రదాయ నృత్యం చేశారు. ఈ సందర్భంగా జయ జైపాల్ నాయక్ మాట్లాడుతూ...సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడేనని అన్నారు. గిరిజనులకు దశ-దిశను చూపి, హైందవ ధర్మం గొప్పతనం, విశిష్టతలను తెలియ జేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్రకారులు చెబుతారని పేర్కొన్నారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని వెల్లడించారు. దీంతో శ్రీ సంత్ సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాలని సూచించారు. ఈ వేడుకల్లో ఆరాధ్య ఫౌండేషన్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు నాగు నాయక్, వీర నాయక్, బానోత్ వెంకన్న, ఆంగోతు వెంకన్న, బీఆర్ఎస్



మండల నాయకులు లకావత్ రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తేజా నాయక్, రెడ్యా నాయక్, పూల నాయక్, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీను నాయక్, సురేష్ సాయి, నాగు, లాలు, సైదా ప్రతాప్, అంగన్వాడి టీచర్లు రజిత, సుజాత, పార్వతి జ్యోతి రోజా వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా పెద్దిటి దామోదర్ రెడ్డి



వలిగొండ,ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి న్యూస్): వలిగొండ మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన పెద్దింటి దామోదర్ రెడ్డి (నమస్తే తెలంగాణ)ని ప్రెస్ క్లబ్ కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన వలిగొండ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సమావేశంలో గౌరవ అధ్యక్షునిగా శివనాధుల రమేష్ (సాక్షి ),ఉపాధ్యక్షులుగా ఎమ్మె బాలరాజ్ (వార్త )గన్నేబోయిన నరసింహ (ప్రజా దర్బార్) ప్రధాన కార్యదర్శిగా దోగిపర్తి సంతోష్ (సూర్య వెలుగు) కోశాధికారి రాపోలు పవన్ కుమార్ (వాస్తవం) సహాయ కార్యదర్శిగా కట్ట శ్రీనివాస్ (దిశ) సలహాదారులుగా గోదా అచ్చయ్య (నేటి వాస్తవాలు) ఆలకుంట కృష్ణ (వార్తా వేదిక)తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన పెద్దింటి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతోపాటు,జర్నలిస్టుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని ,తనను ఎంతో నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్న జర్నలిస్ట్ మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు కదిరెని సురేష్ ,దేశిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎల్లంకి రాజు, ఎర్ర శ్రీకాంత్, సుక్క గణేష్, పల్లెర్ల సుధాకర్, వడ్డేమాన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సంత్ సేవాలాల్ 286వ, జయంతి వేడుకలు

**ప్రత్యేక పూజలు చేసి వేడుకలు ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**భారీ ర్యాలీ,ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు మందుల సామేలు, వేముల వీరేశం లు**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 15,( ప్రజాజ్యోతి ):** గిరిజనుల ఆరాధ్య దైవంగా విరాజిల్లుతున్న సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు శనివారం మిర్యాలగూడ పట్టణంలో భారీ ఎత్తున ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ వేడుకలను ఉత్సవ కమిటీ చైర్మన్ హోదాలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) అధ్యక్షతన చేపట్టిన ఈ వేడుకలకు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున గిరిజనులు పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నకిరేకల్, తుంగతుర్తి ఎమ్మెల్యే లు వేముల వీరేశం, మందుల సామేలు, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, పీసీసీ కార్యదర్శి ధీరావత్ స్కైలాబ్ నాయక్ లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం భారీ ర్యాలీతో ఎన్ ఎస్ పి క్యాంపు లోని బంజారా భవన్ కు చేరుకున్నారు. ఆనవాయితీ ప్రకారం ముందుగా మహా భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు బంజారా నాయకులు మాట్లాడారు. జాతి అభివృద్ధి కోసం, ఐక్యత సాధించటం కోసం సంత సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్తు గిరిజన జాతికి సేవాలాల్ చరిత్రను తెలపాల్సిన బాధ్యత ప్రతి గిరిజన కుటుంబం పై ఉందన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు



కేటాయించాలని కోరారు. శంకర్ నాయక్ మాట్లాడుతూ లంబాడాలను బంజారా లుగా గుర్తించి రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఆనాటి ఇందిరమ్మ సర్కార్ దేనన్నారు. గత ప్రభుత్వాని కంటే రెండింతలు ఎక్కువ నిధులు కేటాయించి సంతు సేవాలాల్ మహారాజ్ వేడుకలను నిర్వహిస్తున్న ఘనత ఈనాటి రేవంత్ సర్కార్ ది అని అన్నారు. అనంతరం మహా అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కొర్ర నాగు నాయక్, ఏ ఎం సి మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, దామరచర్ల తాజా మాజీ ఎంపీపీ ధీరావత్ నందిని రవితేజ, అడ్వకేట్ రవి నాయక్, గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు మాలోత్ దశరధ్ నాయక్, అరుణ, సిద్దు నాయక్, మాన్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ బిక్షం గౌడ్ సేవలు మరువలేనివి

**తుర్కపల్లి మండలం, ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి)** ధర్మ బిక్షం గౌడ్ చేసిన సేవలు మరువలేనివని ఆయన స్ఫూర్తి ప్రతి ఒక్క వ్యక్తి తమ హక్కుల కోసం పోరాటం చేయాలని కేజీ కేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య గౌడ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా దత్తాయిపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు కొండం నాగరాజు గౌడు మాట్లాడుతూ ప్రభుత్వం తడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, దాని ద్వారా గౌడ్ అన్నలకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో గౌడ కమ్యూనిటీ భవనాన్ని ఏర్పాటు చేయాలని, ప్రతి గ్రామంలో గౌడ సంఘం పేరును ఐదు ఎకరాల భూమిని కేటాయించి తాటి ,ఈత వనాలను ఏర్పాటు చేయాలని అన్నారు. తాడిచెట్టు పై నుండి క్రిందపడి చనిపోతున్న గౌడ్ అన్న కుటుంబాలకు 20 లక్షల



రూపాయల ఎక్స్గ్రేషియా, గాయాలైన వారికి ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని అన్నారు. గౌడన్నాళ్ళకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి కాటమయ్య రక్షణ కవచం పేరుతో ఇస్తున్నటువంటి సేఫ్టీ మోకులకు కంఠమహేశ్వర స్వామి రక్షణ కవచమని నామకరణం చేసి ప్రతి గౌడన్నకి చేయాలని అన్నారు? ఈ కార్యక్రమంలో పాముల కృష్ణ గౌడ్, ఎరుకలి స్వామి గౌడ్, పల్లె నరేష్ గౌడ్ కొండం బాలయ్య గౌడ్ పాల్గొన్నారు

# ఘనంగా "శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్" 286 వ జయంతి ఉత్సవాలు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 15,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములో శనివారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ గిరిజన నేతలతో కలిసి భాస్కర్ రావు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు



అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బంజారా జాతి సంస్కృతి, హక్కులు, అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని, ఆయన చూపిన మార్గం, బోధనలు మనకు నూతన స్ఫూర్తిని అందించాలని , సమాజ అభివృద్ధికి, విద్య, ఆర్థిక స్వావలంబన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయమం లో సబ్బండ వర్గాల అభివృద్ధి జరిగిందని, మన నియోజకవర్గము నడి బొడ్డున అత్యంత విలువైన స్థలములో ఒక కోటి రూపాయలతో సంత్ సేవాలాల్ మహారాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మించానని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం ఏర్పాటయ్యాక గిరిజనులకు చేసిందేమి లేదన్నారు.కేసీఆర్ ఆనాడు మనిఫెస్టో లో పెట్టకున్న, ఎవ్వరూ అడగకున్న తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అనేక పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. అనంతరం ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవానికి గిరిజన నాయకులతో కలిసి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ధనావత్ చిట్టిబాబు నాయక్,అంగోతు హాతీరాం నాయక్, కుర్ర సేవ్య నాయక్, బాణవత్ లలిత,శంకర్ నాయక్,లావూరి శ్రీను, రమావత్ వినోద్ నాయక్,రాందాస్ నాయక్, సాక్రం నాయక్, కుర్ర శ్రీను, సైదా నాయక్, ఎండి. షోయబ్,చంటి నాయక్, ఆజ్మీర లింగా నాయక్, రఫీ, కిషన్ నాయక్, లచ్చు నాయక్, శ్రీను నాయక్,ఫయాజ్ తదితరులు ఉన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న విద్యార్థిని సన శీరిన్




**భువనగిరి,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి డిగ్రీ కళాశాలలో,బీఎస్సీ(ఏ జెడ్ సి) కోర్సులో,9.69 మార్కులతో ఉత్తమ,ప్రతిభ కనబరిచిన భువనగిరి,పట్టణానికి చెందిన అలైడ్ మెడికల్ యాజమాని ఎండీ,సర్వర్ కూతురు సనా, శీరీన్ కి శనివారం హైదరాబాద్ ఎక్సిబిషన్,సొసైటీఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందించడం జరిగింది.ఈ సందర్భంగా సనా షీరిన్ కి కాలేజ్ యాజమాన్యం, మైనార్టీస్ డెవలప్మెంట్ కమిటీ జిల్లా,అధ్యక్షుడు అబ్దుల్ హాఫీజ్ వసీం,తల్లిదండ్రులు మరియు,బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలియజేసి సనా,శీరిన్ ఇలాగే కష్టపడి చదివి భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరారు.

# ఘనంగా ధర్మ బిక్షం జయంతి వేడుకలు

**వలిగొండ,ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి న్యూస్):**



మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో శనివారం కామ్రేడ్ స్వర్గీయ బొమ్మగాని ధర్మ బిక్షం 103 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భముగా సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య మాట్లాడుతూ ధర్మ బిక్షం అప్పటి నైజాం రాచరిక వ్యవస్థ పై తిరుగుబాటు చేసిన గొప్ప మహాయోధుడు, పీడిత ప్రజల విముక్తికై తెలంగాణ సాయుధ పోరాటాన్ని కొనసాగించి ఆనాటి నైజాం నవాబును ఎదిరించిన వీర యోధులు ఆయన అని అన్నారు. సామాన్య ప్రజలను చైతన్య పరచి రాచరిక వ్యవస్థను కూలదొయ్యడంలో ప్రముఖ పాత్ర పోషించాడని అన్నారు. ధర్మ బిక్షం మూడుసార్లు ఎమ్మెల్యేగా , రెండుసార్లు పార్లమెం టు సభ్యులుగా గెలుపొం ది ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ నాయకులుగా అనేకమైన సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి సుద్దాల సాయికు మార్,నాయకులు మచ్చ లక్ష్మీనారాయణ, బొడిగ సుదర్శన్, పారుపల్లి నరసింహ, చొప్పరి వెంకటేష్ పాల్గొన్నారు.

# చిన్న గట్టు లింగమంతుల జాతర సందర్భంగా రాష్ట్ర స్థాయి ఎడ్ల పందెలు ప్రారంభం

**కోదాడ రూరల్ ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**



చిన్నగట్టు లింగమంతుల జాతర సందర్భంగా కోదాడ మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో రాష్ట్రస్థాయి ఎడ్ల పందెలను డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాంరెడ్డి, అమర్ నాయిని వెంకటేశ్వరరావు, గంగవరపు లక్ష్మణరావు, రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి లు పాల్గొన్నారు. ముఖ్య అతిథులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని తిలకించటానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యరమాల బెంజిమాన్,ముంద్ర శివరామకృష్ణ, మాజీ ఎంపీటీసీ క్రాంతి కుమార్, అల్సగాని శరభయ్య, ముంద్రా రంగారావు, నల్లపాటి నరసింహారావు, కోళ్ళూరి రామారావు, ఎస్సై అనిల్ రెడ్డి, మాగంటి ముత్తయ్య, యారమాల శ్రీను గోను గోపినాథ్, రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుత రాష్ట్రాన్ని... (మొదటిపేజీ తరువాయి)

ఉపాధ్యాయ ఎన్నికల్లో బిజెపికి ఉపాధ్యాయ వర్గం అండగా నిలబడిందన్నారు. ఇచ్చిన హామీలు వంద రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం గడిచిన ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయో చెప్పాలని నిరుద్యోగులు నిలదీస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అంతా నిర్వీర్యం అయిపోయింది. హామీలను అమలు చేసే శక్తి లేదన్నారు. మండలానికి ఒక ఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటు చేస్తామని, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామని, విద్యారంగానికి బడ్జెట్ ను రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని నిలదీశారు. అంతేకాకుండా పాలమూరు, తెలంగాణ, మహాత్మా గాంధీ, శాలివాహన యూనివర్సిటీలను అప్ గ్రేడ్ చేస్తామని చెప్పారు. అంతే కాకుండా ఆదిలాబాద్, ఖమ్మం, మెదక్ లలో నూతన విశ్వవిద్యాలయాల ఏర్పాటు, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన అది లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్లకు పిఆర్సి అమలు చేయలేదని ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం షెడ్యూల్ ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సి ఇస్తుందని చెప్పారు. రాష్ట్రంలో పదవి విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వలేని పరిస్థితులలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. విద్యార్థులకు ఫీజు బకాయిలు ఇవ్వడం లేదని సుమారు 8 కోట్ల రూపాయల ఫీజు బకాయిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తు అయోమయంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని, ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు ఆసుపత్రుల్లో చేరుతున్నారని అలాంటి దయనీయ పరిస్థితులలో విద్యారంగ ఉందని మండిపడ్డారు. రాష్ట్రంలో సీఎం పెద్ద పెద్ద ప్రకటనలు చేస్తున్నారని కానీ చిన్న పనులు కూడా ముందుకు సాగడం లేదని విమర్శించారు. రైతుల రుణమాఫీ అర కొరగానే ఉందని నేటికీ పూర్తిగా రుణమాఫీ కాలేదు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను కేంద్రంపై రుద్దొద్దన్నారు. అలా చేయడం వారి దివాలుకోరుతనానికి అద్దం పడుతుందని ధ్వజమెత్తారు. రాష్ట్రం ఏర్పడ్డప్పుడు మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్, కాంగ్రెస్ లు కలిసి సంక్షోభంలో నెట్టి వేస్తున్నరని పేర్కొన్నారు. ఇరు పార్టీలు కలిసి 10 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని పూర్తిగా అధోగతి పాలు చేశారని విమర్శించారు. రాష్ట్ర%శీ% అభివృద్ధి చెందాలని కేంద్రానికి చిత్తశుద్ధి ఉంది కానుకే ఏ రాష్ట్రానికి ఇవ్వని అప్పులు ఇప్పించిందని అన్నారు. అడిగేవాడికి చెప్పేవాడు లోకువ అన్న చందంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ ల తీరు ఉందని మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి చర్చకు రావాలని సవాలు విసిరారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ పార్టీకి బిజెపి ప్రభుత్వాన్ని, నరేంద్ర మోడీని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. రాబోయే కాలంలో ప్రజలకు అండగా నిలిచి పోరాడేది బిజెపినే అని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఉపాధ్యాయుడిగా పని చేసి విద్యారంగ సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే...**

1994 జూలై 25 వ తేదీన నరేంద్ర మోడీ కులం బీసీగా గుర్తించారు. అప్పుడు గుజరాత్ లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి చమల్దాస్ మెహతా ఉన్నారు. వారి ఆధ్వర్యంలోనే జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం సబబు కాదన్నారు.

**మాకు నీతులు చెప్పొద్దు...**

దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చే దాకా మండలి కమిషన్ అమలు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని తొక్కి పెట్టిందని మండిపడ్డారు. బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్ధంగా హోదా కల్పించింది కూడా బిజెపి నే అన్నారు. పార్లమెంట్ లో అందరి ఫోటోలు పెట్టి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టలేదన్నారు. బ్రతికుండగానే అందరికీ భారతరత్న ఇచ్చి బాబాసాహెబ్ అంబేద్కర్ ను విస్మరించింది కాంగ్రెస్సే అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చిన ఘనత బిజెపిదే అని, అంబేద్కర్ జన్మస్థలం, దీక్షా స్థలం, రాజ్యాంగం రాసిన ఇల్లు, లండన్ లో చదువుకున్న ఇల్లు అంతిమ సంస్కారాలు జరిగిన స్థలంను పంచ తీర్థ పేరుతో అభివృద్ధి చేసింది బిజెపినే అని గుర్తు చేశారు. అంబేద్కర్ బ్రతికుండగానే కాంగ్రెస్ నాయకులు అనేక విధాలుగా వేధింపులకు గురి చేశారని, అవమానాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండుసార్లు ఎన్నికల్లో పోటీ చేస్తే కాంగ్రెస్ పార్టీ పోటీ అభ్యర్థులను పెట్టి నెహ్రూనే స్వయంగా అంబేద్కర్ కు వ్యతిరేకంగా ప్రచారం చేసి ఓడించారన్నారని గుర్తు చేశారు. అలాంటివారు సామాజిక న్యాయం గురించి నీతులు చెప్పవద్దని హితవు పలికారు. ఈ మీడియా సమావేశంలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వీరారెడ్డి, నూకల వెంకట్ నారాయణ రెడ్డి, నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జ్ మొగిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఎవరు అపోహలకు

**(మొదటిపేజీ తరువాయి)**

పంపించడం జరిగిందని తెలిపారు. ప్రాథమిక విచారణ ప్రకారం అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న లింకు కెనాల్ లో చనిపోయిన కోళ్లను పడేసినట్లు తమ దృష్టికి వచ్చిందని, అయితే కోళ్ల మృత దేహాలు, మృత కణాలు అన్నీ కెనాల్ ఒడ్డుకు కొట్టుకువచ్చినట్లు ఆమె తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్, ఏఎస్పీ, దేవరకొండ ఆర్డీఓ, జలమండలి, పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, వెటర్నరీ అధికారులతో కలిసి అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పీఏ పల్లి మండలం అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్లో చనిపోయిన కోళ్ళు వేశారని సమాచారం వచ్చిన వెంటనే ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్, వెటర్నరీ, జలమండలి తరపున సమగ్ర విచారణ జరిపించడం జరిగిందని, తమ విచారణలో 9 కిలోమీటర్ల దూరంలో నివసిస్తున్న ఒక పౌల్ట్రీ ఫార్మ్ యజమాని చనిపోయిన 45 కోళ్లను లింకు కెనాల్లో విసిరి వేశారని, ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఏఎస్పీ అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపి ఎఫ్ ఐ ఆర్ కూడా నమోదు చేశారని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖ తరపున పబ్లిక్ న్యూసెన్స్ కింద, 133 సెక్షన్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటివరకు తమకందిన సమాచారం మేరకు నీరు ఎలాంటి కలుషితం కాలేదని, నీటి ప్రవాహంలో ఎలాంటి మృత కళేబరాలు లేవని, అయినప్పటికీ భూపాల్ లోని ల్యాబ్ కు కూడా నీటి శాంపిల్లను పంపిస్తున్నామని, రానున్న 10,15 రోజులు ఈ విషయాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఇందుకోసం జలమండలి తరపున ప్రత్యేక బృందాన్ని కూడా ఏర్పాటు చేశామని, శుక్రవారం నుండి డ్రోన్లను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామని, కెనాల్ రిజర్వాయర్, గేట్ ఏరియా, పంప్ ఏరియాలలో ఎలాంటి కోళ్ళ మృతదేహాలు కనిపించలేదని ఆమె తెలిపారు. ప్రజలు ఎవరు అపోహలకు గురి కావద్దని పునరుద్ఘాటించారు. అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి మూడు స్థాయిల్లో తాగునీటిని ఫిల్టర్ చేసిన తర్వాత మాత్రమే వదలడం జరుగుతుందని, అలాగే ఫిల్టర్ చేసిన నీరు 20 రోజుల నిలువ ఉంటుందని, నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు. అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్లో కోడి మృతదేహాలు వేసిన వారి చర్య దుస్సాహస చర్య అని ఆమె పేర్కొన్నారు. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, జిల్లా యంత్రాంగం సీరియస్ గా తీసుకుంటుందని, అలాంటి వ్యక్తులని వదిలే ప్రసక్తి లేదని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎంతో మంది ప్రజలకు తాగునీరు అందించే నిర్మాణాలను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. రానున్న పది రోజుల్లో చుట్టుపక్కల గ్రామాలలో పౌల్ట్రీ ఫామ్ లు, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ లలో బతికున్న కోళ్లకు స్వాబ్ టెస్టుల తోపాటు వైరల్ కల్చర్ టెస్ట్ చేయిస్తున్నామని, ఇందుకోసం ప్రత్యేకించి వెటర్నరీ టీం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. దేవరకొండ ఏ ఎస్పి మౌనిక, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, ఉన్నారు.

# ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



చింతలపాలెం ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి): చింతలపాలెం మండల కేంద్రంలో శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి, అంకమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ శంకుస్థాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఆలయాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య, అంకమ్మ తల్లి దేవతల అనుగ్రహం చింతలపాలెం గ్రామ ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

**తుర్కపల్లి మండలం , ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో యాదగిరి గుట్ట మండలం సైదాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ జిల్లా సెలక్షన్ ను శనివారం నిర్వహించారు. తెలంగాణ మోడల్ స్కూల్, కాలేజ్ విద్యార్థులు వెయ్యముల అంజలి, ఆకుల పూజ, దాసారం రాధిక, గుండెబోయిన భార్గవి, గౌరబోయిన ప్రవల్లిక లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ పల్లె రమేష్ రెడ్డి తెలిపారు .యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు కెప్టెన్గా వెయ్యముల అంజలి నియమించినట్లు తెలిపారు .వీరు ఈనెల 20 నుండి 23 వరకు వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే 34వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ



**నిడమానూరు,ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** మండలంలోని కొణతాలపల్లి గ్రామ తాజా,మాజీ సర్పంచ్ జోన్నలగడ్డ వెంకట్ రెడ్డి బంధువు లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. దీంతో శనివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి కొణతాలపల్లిలో మృతురాలు లక్ష్మమ్మ ఇంటికి వెళ్లి మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో జోన్నలగడ్డ జితేందర్ రెడ్డి, జోన్నలగడ్డ శేఖర్ రెడ్డి,నామిరెడ్డి సంతోష్ రెడ్డి, రంగారెడ్డి, జానయ్య,అమరేందర్‌రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, తదితరులు,పాల్గొన్నారు.